బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న సత్యవతి రాథోడ్

కేసీఆర్ పాలనలో వైద్యానికి అధిక ప్రాధాన్యం

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 26 : కేసీఆర్ పాలనలో వైద్యానికి అధిక ప్రాధాన్యమిచ్చారని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.25,46,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం విద్య, వైద్యం అందిస్తూ పేదలకు అండగా నిలిచిందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టగా కేసీఆర్ ప్రభుత్వం పేదలు కోరుకున్నట్లుగా ఆ పథకాన్ని బలోపేతం చేశారని తెలిపారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి నిరుపేదలు ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యం పొంది రూ.10లక్షల బిల్లులు పెడితే కేవలం రూ.60వేలు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. పేదలు పెడుతున్న బిల్లుల ప్రకారం డబ్బులు మంజూరు చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

పేదల పాలిట వరం.. 'కల్యాణలక్ష్మీ'

మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ మురళీనాయక్

నెల్లికుదురు, అక్టోబర్ 26: కల్యాణలక్ష్మీ పథకం పేదల పాలిట వరం వంటిదని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 96 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణలక్ష్మీ పథకం పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ కె.రాజు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పాదయాత్రను విజయవంతం చేయాలి

గూడూరు, అక్టోబర్ 26: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్ పిలుపునిచ్చారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ భద్రాచలం నుంచి చేపట్టిన పాదయాత్ర పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని, పాదయాత్ర నవంబర్ 3న మహబూబాబాద్‌కు చేరుతుందని, మాలలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. మాలమహానాడు నాయకులు చీదురు వెంకన్న, బెజ్జం రమేశ్, సింగుడాల కొమ్మాలు, నారాయణ, బత్తుల యాదగిరి, ఉపేందర్, వీరస్వామి, సతీశ్, వెంకన్న, సుధాకర్, రఘు పాల్గొన్నారు.

బాంబ్‌స్క్వాడ్‌కు ఘన సన్మానం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 26 : ఇటీవల జరిగిన తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్‌లో రూమ్ సెర్చ్‌లో కే అంజయ్య గోల్డ్‌మెడల్ సాధించారు. దీంతో శనివారం పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. డాక్టర్ బానోత్ నెహ్రూనాయక్, సురేందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

TO-LET
★Commercial Building 3 Floors + Penthouse for Rent, Beside Akshaya Hotel, Jangaon. Ph: 8099573388.
NT-98831

WANTED
jobs Apply Now!
★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
WGL-NT-98842

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కులవృత్తుల సంక్షేమమే లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- చెరువుల్లో చేపపిల్లల విడుదల

అమ్మాపురం చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, అక్టోబర్ 26: కులవృత్తుల సంక్షేమమే లక్ష్యమని, మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలను శనివారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మండలంలోని అమ్మాపురం, హరిపిరాల చెరువుల్లో మత్స్యశాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కులవృత్తుల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అకాల వర్షాలతో నష్టపోయిన మత్స్యకారులకు పరిహారం అందించే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అర్హులైన ముదిరాజ్‌లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. అమ్మాపురం చెరువులో 50వేలు, హరిపిరాల చెరువులో 1లక్ష 25వేల చేపపిల్లలను పంపిణీ చేసినట్లు వివరించారు. తొర్రూరు రైతువేదికలో 15రోజుల పాటు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చే శిక్షణలో ఉచిత యూనిఫాంను పంపిణీ చేశారు. పట్టణంలోని 15వ వార్డులో రూ.20లక్షల నిధులతో మైత్రి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. మత్స్యశాఖ జిల్లా అధికారి బి.వీరన్న, ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గొడుగు శ్రీనివాస్, రూరల్ డెవలప్‌మెంట్ కమిషన్ డైరెక్టర్ వెంకటనారాయణగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ అచ్చిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్, జిల్లా మత్స్యశాఖ చైర్మన్ కొత్తూరు రమేశ్, కౌన్సిలర్లు అనిల్, శంకర్ పాల్గొన్నారు. కాగా, తొర్రూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి డబుల్ బ్యాడ్మింటన్ క్రీడాపోటీలను శనివారం ప్రారంభించారు. సమాజంలో అవిశ్రాంతంగా పనిచేస్తున్న పోలీసులు, జర్నలిస్టుల సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. సీఐ జగదీష్, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, శ్యాట్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎస్సైలు ఉపేందర్, రాంజీనాయక్ పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను సాధించాలి

మహబూబాబాద్ రూరల్: కరపత్రాలను ఆవిష్కరించిన నాయకులు

మహబూబాబాద్ రూరల్/ కొత్తగూడ, అక్టోబర్ 26 : శ్రమజీవుల హక్కుల కోసం ప్రాణాలను అర్పించిన వారి ఆశయాలను సాధించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాస్‌లైన్ జిల్లా కమిటీ ముద్రించిన అమరవీరుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పేదలపై దోపిడీ, అణిచివేత, వివక్షలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఎంతోమంది వీరులు అమరులయ్యారని తెలిపారు. గోదావరి లోయ గిరిజన రైతాంగ పోరాటంలోనూ అమరులయ్యారని, వారి ఆశయసాధనకు పోరాడాలన్నారు. జగ్గన్న, సూర్యం, పైండ్ల యాకన్న, సత్యం, లచ్చయ్య, ధనుంజయ, వెంకన్న పాల్గొన్నారు. కాగా, కొత్తగూడ మండలంలోని న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగుల కృష్ణ స్మారకభవనంలో న్యూడెమోక్రసీ కొత్తగూడ, గంగారం, గూడూరు సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం అమరవీరుల స్మారక బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. నవంబర్ 7న పాకాల, కొత్తగూడ మండల కేంద్రంలో జరిగే పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు యుగేందర్, పసునూరి రాజమల్లు, పిట్టల దేవేందర్, మంగన్న, రాసమల్ల శ్రీను, ఈసం రామస్వామి, రామ్‌సింగ్ పాల్గొన్నారు.

కొల్లాపురం పాకాలవాగులో మొసలి

ఇసుకపై ఉన్న మొసలి

గూడూరు, అక్టోబర్ 26: మండలంలోని కొల్లాపురం శివారులో ఉన్న పాకాలవాగులో రైతులకు మొసలి కనిపించింది. శనివారం పొలం పనుల కోసం వెళ్లగా వాగులోని ఇసుక మేటపై సేదతీరుతున్న మొసలిని చూశారు. తమ అలికిడి విన్న మొసలి తిరిగి నీటిలోకి వెళ్లినట్లు రైతులు తెలిపారు. వాగులోకి వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

సీపీఎం మండల కార్యదర్శిగా సత్యవతి

సత్యవతి

గార్ల, అక్టోబర్ 26: సీపీఎం మండల నూతన కార్యదర్శిగా అలవాల సత్యవతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాసరావు శనివారం తెలిపారు.మండల కేంద్రంలోని వర్తకసంఘం భవనంలో శుక్రవారం 9వ మండల మహాసభలో తీర్మానించినట్లు పేర్కొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలను విడుదల చేయాలి

జీపీ కార్మికుల వేతనాలను చెల్లించాలని ఆందోళన చేస్తున్న టీయూసీఐ నాయకులు

తొర్రూరు, అక్టోబర్ 26: పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు మండల గ్రామ పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ప్రతి నెల 1వ తేదీన వేతనాలు ఇస్తున్నామని గొప్ప చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికులకు 5నెలలుగా వేతనాలే ఇవ్వడంలేదన్నారు. రాష్ట్రంలోని 15వేల జీపీల్లో 60వేల మంది కార్మికుల పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్ జీవోను రద్దు చేసి అర్హత ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. మండల నూతన కమిటీని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు తంగళ్లపల్లి యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎర్రబోయిన బచ్చిలింగం, సహాయ కార్యదర్శిగా పగిడిపల ప్రమోద్, కోశాధికారిగా తండ లింగమూర్తి, కార్యవర్గ సభ్యులు బందు రాము, కేలోత్ యాకయ్య, గుండెల్లి సోమయ్య, జాటోత్ సురేష్, యాదగిరి, విష్ణు, వంశీ, దేవేందర్ పాల్గొన్నారు.

వరద బాధితులకు సరుకుల పంపిణీ

బాధితులకు సరుకుల పంపిణీలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజు

నెల్లికుదురు, అక్టోబర్ 26: మండలంలోని రావిరాల వరద బాధితులకు జగతి ఫౌండేషన్, కేర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం 350 మంది బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. తహసీల్దార్ రాజు, జగతి ఫౌండేషన్ అధ్యక్షుడు కల్యాణి, ఫౌండేషన్ సిబ్బంది, కేర్ హాస్పిటల్ బాధ్యుడు మహేశ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

డోర్నకల్, అక్టోబర్ 26: మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఈమేరకు శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన మరిపెడ మున్సిపాలిటీకి బదిలీ కాగా, మరిపెడ మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి డోర్నకల్‌కు బదిలీ అయ్యారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 26 : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం పట్టణ శివారులోని శనిగపురం మైదానంలో పోలీస్‌శాఖ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రారంభించారు. తొర్రూరు సబ్ డివిజన్ పోలీస్ టీమ్, పోలీస్ హెడ్ క్వార్టర్ ఏఆర్ టీమ్‌లు ఆడాయి. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న తొర్రూరు టీమ్ 10 ఓవర్లకు 65 పరుగులు తీయగా, ఏఆర్ టీమ్ 68 పరుగులు తీసి విజయం సాధించినట్లు పేర్కొన్నారు. మిగతా టీమ్‌లకు సైతం పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించనున్నట్లు తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్ఓ మురళీధర్

మరిపెడ, అక్టోబర్ 26: యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి మురళీధర్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని పీహెచ్‌సీలో మాదక ద్రవ్యాల నిషేధంపై అవగాహన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకునే వారికి ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కిడ్నీ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. డ్రగ్స్‌కు అలవాటైన వారు సన్నిహితులకు దూరంగా ఉంటూ, తరుచూ ఉద్రేకాలకు లోనవుతుంటారని తెలిపారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రవికుమార్, సిబ్బంది మంగమ్మ, విజయలక్ష్మి, సోములు, అనిత, సుజాత, స్వర్ణ, హర్ష ఉన్నారు.

అభయహస్తం ద్వారా రూ.12లక్షలు అందించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 26 : రాష్ట్రంలోని దళితులకు అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.12లక్షలు అందించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కోండ్ర ఎల్లయ్య అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సమయంలో అభయహస్తం పథకాన్ని దళిత కుటుంబాలకు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, దళితుల సమస్యలను సీఎంకు వివరించి తగిన న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకన్న, నాగరాజు, రవి, రాజేందర్, వీరన్న, క్రాంతి పాల్గొన్నారు.

ఎంపీకి కాచనపల్లి గ్రామస్తుల వినతి

ఎంపీకి వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

బయ్యారం, అక్టోబర్ 26 : గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాచనపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు వార్డు సభ్యుడు పర్షిక రాజు ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ పరిధిలోని కిష్టాపురం, కాచనపల్లి, మూలపోచారం, రామన్నపేటలో సుమారు 950 కుటుంబాలు, 1500 జనాభా ఉండగా 450 పెన్షన్‌దారులు ఉన్నారని వివరించారు. కానీ పోస్టాఫీస్ లేక ప్రతి నెల 20కిలోమీటర్లు వెళ్లి పెన్షన్ తీసుకోవాల్సి వస్తోందని తెలిపారు. పల్లె దవాఖాన లేక నానాఅవస్థలు పడుతున్నామని, గర్భిణులను ఆస్పత్రికి తీసుకెళ్లాలంటే ఆలస్యమై ప్రాణాల మీదకు వస్తోందని తెలిపారు. నాయకులు రాము, యూసఫ్, రాజేశ్, కృష్ణ పాల్గొన్నారు.

జీఓ 317పై కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

కొత్తగూడ, అక్టోబర్ 26: జీఓ 317పై కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ జీవో ఎంఎస్ నంబర్ 317 కమిషన్ నివేదికను బహిర్గతం చేసి, సాధ్యాసాధ్యాలను ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి మల్లెల సాంబయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీగల రమేశ్, మేడ నర్సింహారావు, హెల్ది యాదగిరి, లూనావత్ రవి, కొప్పుల రేణిశ్వర్, గుగ్గల సూర్యనారాయణ, మహబూబాబాద్ సబ్ కమిటీ సభ్యుడు సోమ రవి పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్టోన్ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలి

నెల్లికుదురు, అక్టోబర్ 26: మండలంలోని నల్లగుట్టతండా పరిధిలోని శ్రీ వేంకటేశ్వర స్టోన్ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుడు గుగులోత్ హచ్చునాయక్ కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా రాత్రి 8 గంటల సమయంలో స్టోన్ క్రషర్ నిర్వాహణలో భాగంగా భారీగా బాంబులు పేలుస్తున్నారని పేర్కొన్నారు. తండావాసులు భయంతో పరుగులు తీస్తున్నారని, నిద్రలో ఒక్కసారిగా ఉలిక్కి పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ వేంకటేశ్వర స్టోన్ క్రషర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

జోరుగా వరికోతలు..ఊసే లేని కొనుగోలు కేంద్రాలు

నర్సింహులపేటలో వరి కోస్తున్న హార్వెస్టర్

నర్సింహులపేట, అక్టోబర్ 26: మండలంలో వరి కోతలు జోరుగా కొనసాగుతుండగా, అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. దీంతో వ్యాపారులు తక్కువకు కొనుగోలు చేస్తుండగా రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయాధికారులు, ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు లేకపోవడంపై అయోమయానికి గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరను ఏ గ్రేడ్ రూ.2,320, సీ గ్రేడ్ రూ.2,300 ప్రకటించింది. ముందుగా నాటు వేసిన రైతుల పొలం వర్షాలకు కొట్టుకుపోగా మిగతా పొలం పచ్చిది రూ.2వేల నుంచి రూ.2,300 వరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించకపోవడంతో ప్రభుత్వం బోనస్‌గా ఇచ్చే రూ.500 నష్టపోతున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి బోనస్ ఇచ్చే సన్న ధాన్యం రకాల పేర్లు తెలియజేయాలని కోరుతున్నారు.

రేపు బీసీ కులాల సమావేశం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 26 : స్థానిక సంస్థల వారీగా వెనుకబడిన వర్గాల స్వభావం, దాని ప్రభావం క్షుణ్ణంగా విచారణ చేయటానికి ఈనెల 28న కలెక్టరేట్ సమావేశ మందిరం బీసీ కులాల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి నరసింహమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బీసీ కులస్తులు, వారి ప్రతినిధులు తమ సమస్యలు, సామాజిక అంశాల గురించి చర్చించేందుకు హాజరుకావాలని కోరారు.

రేపు మెడికల్ ఆఫీసర్ల మెరిట్ జాబితా విడుదల

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 26 : ఎంఎల్‌హెచ్‌పీ, స్టాఫ్ నర్సులు, ఆర్‌బీ ఎస్‌కే, మెడికల్ ఆఫీసర్ల పోస్టులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఈనెల 28న మెరిట్ జాబితాను ప్రకటించనున్నట్లు డీఎంహెచ్ఓ మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్ పరిశీలన, కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 26 : పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణ వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో శనివారం కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మార్కెట్ పనులు పూర్తయినా ప్రారంభించటం లేదన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి లబ్ధిదారులను ఎంపికచేసి మార్కెట్‌ను ప్రారంభించాలని కోరారు. వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్లు చిట్యాల జనార్దన్, అజయ్‌సారథి, పెద్ది సైదులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటర్లకు కెపాసిటర్ అమర్చుకోవాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 26 : రైతులు విద్యుత్ మోటర్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని విద్యుత్‌శాఖ డీఈ విజయ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని బేతోలులో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మోటర్లకు ఎర్త్ కనెక్షన్ తప్పనిసరిగా చేయాలని, స్టార్టర్ల వినియోగంతో ట్రాన్స్‌ఫార్మర్లకు ఒకేసారి లోడ్ పడే ప్రమాదం ఉందని, విద్యుత్ వినియోగం, ప్రమాదాల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. పెద్ది రాజ్యం, ప్రశాంత్, రవీందర్‌రెడ్డి, వీరాచారి, వివేక్ పాల్గొన్నారు.



దేవ్లా కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేస్తున్న రఘు

నిత్యావసర సరుకుల అందజేత

కురవి, అక్టోబర్ 26: ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు గ్రామ శివారులో ఉన్న గోల్‌తండాకు చెందిన బానోత్ దేవ్లా కుమార్తెలు జయమ్మ, పద్మ పుట్టుకతోనే అంధులు, మూగ. మతిస్థిమితం సరిగా ఉండదు. ఈ విషయం తెలుసుకున్న గంగరబోయిన రఘు ఇన్‌స్టా గ్రామ్ ద్వారా ఇరాక్‌లో ఆర్మీ ఉద్యోగం చేస్తున్న మనూకు తెలియజేశాడు. ఆయన సహకారంతో శనివారం నిత్యావసర సరుకులను అందజేశారు. అనిల్, సురేశ్, యాకన్న, అజయ్, సంతోశ్, కార్తీక్ పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థికసాయం

కేసముద్రం, అక్టోబర్ 26: మండల కేంద్రానికి చెందిన రైతు రాజలింగం గుండెపోటుతో మృతిచెందగా అభ్యుదయ రైతు సంఘం సభ్యులు శనివారం భౌతిక కాయంపై పూల మాలలు ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేల ఆర్థికసాయం అందించారు. పోలెపల్లి చెన్నారెడ్డి, చాగంటి కిషన్, ఎలగలబోయిన వెంకన్న, కముటం స్వామి, గంట రామ్మోహన్‌రెడ్డి, బొడ్డు భిక్షం, బొగ్గుల యాలాద్రి, ఆకుల సుధాకర్, కొల్లూరి శ్రీనివాస్, యాకుబ్‌రెడ్డి, రాంరెడ్డి, గౌరయ్య, వెంకన్న, కృష్ణమాచారి ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న వీరభద్రం

కురవి, అక్టోబర్ 26: కురవి, సీరోలు మండలాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు రూ. 13,95,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నల్లెల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులకు త్వరలోనే ఇంటి వద్దకు వచ్చి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తామన్నారు. గొల్లపల్లి రజనీకాంత్, వేణు, మహేశ్, సుధాకర్, అనిల్, శ్రీధర్, సతీశ్ పాల్గొన్నారు.

ఆకేరు ప్రవాహంతో కొట్టుకుపోయి శిథిలమైన వైకుంఠధామం

శిథిలావస్థలో చిన్నగూడూరు వైకుంఠధామం

చిన్నగూడూరు, అక్టోబర్ 26: మండల కేంద్రం శివారు ఆకేరు ఒడ్డున వైకుంఠధామం శిథిలావస్థలో ఉంది. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో వైకుంఠధామాలను నిర్మించింది. స్నానాలు చేసేందుకు నల్లాలు, డ్రెస్సింగ్ రూమ్ తదితరాలను కట్టింది. ఇటీవల ఆకేరు ప్రవాహంతో మండల కేంద్రం శివారులోని ఆకేరు ఒడ్డున ఉన్న వైకుంఠధామం పూర్తిగా ధ్వంసమైంది. వైకుంఠధామానికి వెళ్లే దారి నీటి ప్రవాహానికి గుంతలు ఏర్పడి ఇబ్బందికరంగా మారింది. పెద్ద గ్రామమైన మండల కేంద్రంలో శ్మశానవాటిక శిథిలమై బహిరంగ ప్రదేశాల్లో ఖననం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి వైకుంఠధామాన్ని పునరుద్ధరించి ఇబ్బందులను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు పాటించాలి



వరిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

చిన్నగూడూరు, అక్టోబర్ 26: వరి సాగులో సస్యరక్షణ చర్యలు పాటించి అధిక దిగుబడులు పొందాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు మాలతి, క్రాంతికుమార్ రైతులకు సూచించారు. శనివారం ఉగ్గంపల్లిలో పలువురు రైతుల వరి పంటను పరిశీలించారు. వారు మాట్లాడుతూ సుడిదోమ నివారణ చర్యలు పాటించాలన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే లాభసాటిగా ఉంటుందన్నారు. ఏడీఏ విజయ్‌చంద్ర, ఏఓ భాస్కర్ ఉన్నారు.